8-2-2023

[Total No. of Pages : 4

# UGT-SN101

B.A. /B.Sc./B.Com.(Genl.)/B.Com.(CAS)/B.B.A./B.C.A.
DEGREE EXAMINATION, FEBRUARY - 2023
Modern Indian Language Telugu

ప్రాచీన తెలుగు సాహిత్యం

జనరల్ తెలుగు

(Semester - I) (CBCS Pattern) (Regular)
(w.e.f. 2020-21 Admitted Batch)

**(W.E.F. 2021-22 ADMITTED BATCH STUDENTS MUST ANSWER THE QUESTIONS IN ENGLISH MEDIUM ONLY)**

**Time : 3 Hours** **Max. Marks : 75**

## సెక్షన్ - ఎ

I. క్రిందిపద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యాన్ని వ్రాయండి. (8)

అ. జలజ భవాండమంతయును జర్జరితం బగుచుండ వ్రచ్చిమున్
గులగిరు లుర్విమీఁ ద వడిఁ గూలఁగఁ ద్రోచి జగంబు లబ్ధులన్
గలిపి మహాబ్ధులన్నియును గంజభవాండము మేర కక్కడన్
వెలువడఁ జల్లి రౌద్రగతి విశ్వము నిప్పడ సంహరించెదన్

లేదా

రాజ గృహంబు కంటె నభిరామముగా నిలుగట్టఁగూడ దే
యోజ నృపాలు డా కృతికి నొప్పగు వేషము లాచరించు నే
యోజ విహారముల్ సలుప నుల్లమునం గడువేడ్క సేయు నే
యోజ విదర్భుఁడై పలుకు నొడ్డులకుం దగదట్లు చేయఁగన్.

II. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి పాద భంగం లేకుండా పూరించండి. (1 × 3 = 3)

అ) ధరణిపు చక్క --------- నీతి కొల్వునన్.

లేదా

ఆ) ఎత్తితి శంకరా చల --------- మేటి కీర్తులన్.

III. క్రింది వానిలో నాల్గింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. (4 × 3 = 12)

1) ఋణములిత్తె యుత్తమ బుద్ధిన్.

2) విశ్వము నిప్పడ సంహరించెదన్.

3) శుభము లొదవు నాపద లడఁగున్.

4) పారిపోనిచ్చిన బ్రదుకుదుమయ్య

5) బాగుగా నమ్మించి పంప వచ్చితిమి.

6) ఉండుటిది న్యాయమె లతాంగీ!

IV. క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు వ్రాయండి. (4 × 3 = 12)

1) రాజు చేయకూడని దోషాలను తెల్పండి.

2) దక్షుని కోసం వెదుకుచూ ప్రమధ నాయకులు చేసిన పనులేవి?

3) రాజ సేవకులు రాజసభలో ఎలా ప్రవర్తించాలి.

4) బాల చంద్రుని చూచి, నలగామరాజు సైనికులు భయపడిన విధమెట్టిది?

5) రావణుడు తన వైభవాన్ని గూర్చి సీతతో ఏమని చెప్పాడు.

6) రాముని పరాక్రమాన్ని సీత రావణునికి ఏవిధంగా వివరించింది.

V. ఈ క్రింది వ్యాస రూప ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు వ్రాయండి.

1. అ. రాజనీతి కథాంశాన్ని తెల్పండి. (1 × 8 = 8)

లేదా

ఆ. 'దక్షయజ్ఞం' ఆధారంగా నన్నెచోడుని కవితా వైభవాన్ని తెల్పండి.

2. అ. 'ధౌమ్య ధర్మోపదేశం' ఆధారంగా తిక్కన కవితా రీతులను తెల్పండి. (1 × 8 = 8)

లేదా

ఆ. 'పలనాటి బెబ్బులి' పాఠ్యాంశ కథను తెల్పండి.

3. అ. సీత రావణుని నిందిస్తూ, రాముని కీర్తిస్తూ చెప్పిన విషయాలేవి? (1 × 8 = 8)

లేదా

ఆ. 'సీతా రావణ సంవాదం' ఆధారంగా మొల్ల కవితా రీతులను తెల్పండి.



Scanned with OKEN Scanner

## సెక్షన్ - బి

VI. ఈ క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి సంధి పేరు వ్రాయండి.
(4 × 1 = 4)

1. దేవోత్తములు
2. ధర్మార్థములు
3. అభ్యంతరము
4. విద్వజ్జనము
5. జగన్నుతుడు
6. శతైకవృద్ధి

VII. ఈ క్రిందిపదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యం రాసి సమాసాల పేరు తెల్పండి.
(4 × 1 = 4)

1. ఉగ్రానలము
2. పయోనిధి
3. అభ్రగజము
4. మూకాందులు
5. సమచిత్తుడు
6. అసాధ్యము

VIII. ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.
(1 × 4= 4)

1. రూపకం
2. ఛేకానుప్రాస

IX. ఈ క్రింది ఒక దానికి లక్షణాలు తెల్పి, ఉదాహరణతో సమన్వయం చేయండి.
(1 × 4 = 4)

1. చంపకమాల
2. ఆటవెలది

✦✦✦✦



Scanned with OKEN Scanner